## అర్వింద్‌కు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి

- దళితులపై దాడులకు పాల్పడిన బీజేపీ పార్టీకి మంద కృష్ణమాదిగ మద్దతు ఇవ్వడం సరికాదు
- మాదిగ సంఘాల ఫ్రంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కొక్కెర భూమన్న మాదిగ



సమావేశంలో మాట్లాడుతున్న కొక్కెర భూమన్న మాదిగ

మల్లాపూర్, నవంబర్ 25: ఎస్సీ, ఎస్టీ చట్టాల కించ పరిచిన నిజామాబాద్ ఎంపీ, కోరుట్ల నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అర్వింద్‌కు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని మాదిగ సంఘాల ఫ్రంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కొక్కెర భూమన్న మాదిగ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఇటీవల కర్నాటక, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో దళితులపై దాడులు చేశారని, అలాంటి బీజేపీకి రాజ్యాంగంపై గౌరవం లేకుండామాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఎన్నికల వేళ ఎస్సీల వర్గీకరణ పేరిట రాజకీయం చేయడం తగదని, గతంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు కలిసి ఎన్నో హామీలు ఇచ్చి మరచిపోయారని గుర్తు చేశారు. ఇక్కడ నాయకులు బదినపల్లి ప్రేమ్‌కుమార్, పెద్దిరెడ్డి, లక్ష్మణ్, మేకల సతీశ్, కోడూరి భిక్షపతి, మాట్ల శ్రీనివాస్, బండి లింగస్వామి, నల్ల రాజేశ్వర్, లక్‌పతి, నర్సయ్య, అశోక్, రవి, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికులను బీజేపీ మోసం చేసింది

**ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మ వద్దు**

**గల్ఫ్ కుటుంబాలు సంజయ్‌కు బాసటగా నిలవాలి**

**కోరుట్ల ప్రెస్‌మీట్‌లో ఎన్నారై బీఆర్ఎస్ నేతలు**



విలేకరులతో మాట్లాడుతున్న సతీశ్‌కుమార్

కోరుట్ల, నవంబర్ 25: ఉపాధి కోసం గల్ఫ్ బాట పట్టిన కార్మికులను బీజేపీ మోసం చేసిందని బీఆర్ఎస్ ఎన్నారై బహ్రెయిన్ శాఖ అధ్యక్షుడు రాధారపు సతీశ్‌కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన ఎన్నారై బీఆర్ఎస్ నేతలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. 9 సంవత్సరాల కాలంలో కేంద్రంలోని బీజేపీ సర్కార్ కానీ, అంతకు ముందు అధికారంలో ఉన్న కాంగ్రెస్ గానీ గల్ఫ్ కార్మికుల సమస్యలను ఏనాడు పట్టించుకోలేదన్నారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎన్నో సందర్భాల్లో కేంద్రంలోని బీజేపీ మంత్రులను కలిసి కనీస వేతనాల కల్పనకు కృషి చేయాలని, ఫిలిప్పిన్స్ దేశం తరహాలో గల్ఫ్‌లో చట్టాలు తీసుకువచ్చేందుకు ఆయా దేశాలపై ఒత్తిడి చేయాలని విన్నవించినా పెడచెవిన పెట్టారని పేర్కొన్నారు. బీజేపీ అభివృద్ధి పనులు చేయడం చేతగాక కోరుట్ల బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మపురి అర్వింద్ గల్ఫ్ కార్మిక కుటుంబాలపై కపట ప్రేమ ఒలకబోస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని దుయ్యబట్టారు. బీజేపీ, కాంగ్రెస్ దుష్ప్రచారాలను నమ్మొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌ను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీఆర్ఎస్ బహ్రెయిన్ కార్యదర్శి రత్నాకర్ కడుదుల, బీఆర్ఎస్ యూకే ప్రతినిధి సుమన్ అన్నారం, సతీశ్ గొట్టెముక్కల, నాయకులు మారుతి మ్యాక, సుభాష్, ప్రహ్లాద్ కిశోర్, సూర్య గన్నారపు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకన్న తెప్పోత్సవం

కోరుట్ల రూరల్, నవంబర్ 24: వెంకటాపూర్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారి తెప్పోత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. వేదపండితుడు శ్రీ చక్రపాని మాధవాచార్యులు, ఎంపీపీ తోట నారాయణ, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, వైస్ ఎంపీపీ చీటి స్వరూప, సర్పంచ్ తోట శారద, ఆలయ అధ్యక్షుడు కట్కం రాజేశ్‌కుమార్, అర్చకుడు వెంకటరమణ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో యువకుల చేరిక



మెట్‌పల్లి రూరల్ : బీఆర్ఎస్‌లో చేరిన మెట్లచిట్టాపూర్ యువకులతో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్

**మెట్లచిట్టాపూర్ గ్రామానికి చెందిన యువకులకు కండువా కప్పి ఆహ్వానించిన బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ కల్వకుంట్ల**

మెట్‌పల్లి రూరల్, నవంబర్ 25: మెట్లచిట్టాపూర్ గ్రామానికి చెందిన పలువురు యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. శనివారం వారికి మెట్‌పల్లి పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామానికి చెందిన సుమారు 40 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ, పార్టీ సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోకు ఆకర్షితులై యువకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. యువతకు వృత్తివిద్యా కోర్సుల్లో ఉచిత శిక్షణ, ఉపాధి కల్పనకు తనవంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ బద్దం శేఖర్‌రెడ్డి, నాయకుడు సుంకెట గంగాధర్, యువకులు పాల్గొన్నారు.

## పద్మశాలీలను బీజేపీ మోసం చేసింది

కోరుట్ల, నవంబర్ 25: పద్మశాలీలకు కోరుట్ల నియోజవర్గ బీజేపీ టికెట్ ఇస్తామని ఎంపీ అర్వింద్ మోసం చేశారని అఖిల భారత పద్మశాలీ సంఘం రాజకీయ అధ్యక్షుడు బొల్ల శివ శంకర్, పద్మశాలీ యువజన సంఘం జాతీయ ఇన్‌చార్జి అవ్వారి భాస్కర్ అన్నారు. శనివారం వారు పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. బీజేపీ చేస్తున్న మోసాన్ని పద్మశాలీ నేతలు గుర్తించాలన్నారు. ఒకప్పుడు బుగ్గారం నియోజకవర్గంలో పద్మశాలీ నేత గంగుల భూమయ్యను స్వతంత్ర అభ్యర్థిగా గెలిపించుకున్న చరిత్ర పద్మశాలీలకు ఉందన్నారు. ఎంపీ అర్వింద్ పద్మశాలీలకు కోరుట్ల అసెంబ్లీ సీటు కేటాయిస్తానని చెప్పి మోసగించి తానే పోటీలో ఉండడం ఎంతవరకు సమంజసమన్నారు. అర్వింద్ వైఖరికి నిరసన తెలుపుతూ కోరుట్ల సెగ్మెంట్లోని పద్మశాలీ నాయకుడు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాంబారి ప్రభాకర్, ఇబ్రహీంపట్నం బీజేపీ నాయకుడు, పద్మశాలీ మండలాధ్యక్షుడు చాట్ల గణేశ్, రాపల్లి సురేశ్, కోరుట్ల పద్మశాలీ సంఘం పట్టణాధ్యక్షుడు జక్కుల ప్రసాద్, బీజేపీ కోరుట్ల పట్టణ శాఖ అధ్యక్షుడు దాసరి రాజశేఖర్, ఆయన సతీమణి 11వ వార్డు బీజేపీ కౌన్సిలర్ దాసరి సునీతలతో పాటు నియోజకవర్గంలోని గ్రామాల వారీగా ఆ పార్టీకి పెద్ద ఎత్తున రాజీనామాలు చేస్తూ నిరసనను వ్యక్తం చేస్తున్నారన్నారు. పద్మశాలీలు రానున్న ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అర్వింద్‌కు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. కోరుట్ల అసెంబ్లీ పరిధిలోని నాలుగు మండలాల్లో పద్మశాలీలకు సుమారు 65 వేల ఓట్లు ఉన్నాయని గుర్తు చేశారు.

## గ్రామాల్లో బీఆర్ఎస్ జోరుగా ప్రచారం

మల్లాపూర్, నవంబర్ 25: ముత్యంపేట గ్రామంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సతీమణి కల్వకుంట్ల సరోజన శనివారం గ్రామ బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. కోరుట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, తన కుమారుడు సంజయ్ కల్వకుంట్లను ప్రజలు ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఇక్కడ వైస్ ఎంపీపీ గౌరు నగేశ్, గ్రామ అధ్యక్షుడు చింతల రమేశ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం, నవంబర్ 25: గోదూర్‌లో డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సోదరి సమత శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరి, సర్పంచ్ సోమ ప్రభాకర్, ఉప సర్పంచ్ తిరుపతిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు పురుషోత్తం నాయకులు శ్రీనివాస్, లక్ష్మణ్, భూమన్న పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్, నవంబర్ 25: మాదాపూర్, యూసుఫ్‌నగర్ గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, ఎంపీటీసీ గుగ్గిల్ల ప్రియాంక బీఆర్ఎస్ శ్రేణులు, సహకార సంఘాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## కారు గుర్తుకే ఓటెయ్యండి

**బీఆర్ఎస్ నాయకుల ప్రచారం**

కథలాపూర్, నవంబర్ 25: భూషణరావుపేట, తక్కళ్లపెల్లి, బొమ్మెన, పెగ్గెర్ల, గంభీర్‌పూర్, చింతకుంట గ్రామాల్లో వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో అందరూ కారు గుర్తుకు ఓటు వేసి చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, ఎంపీపీ జవ్వాజి రేవతి, జడ్పీటీసీ నాగం భూమయ్య, నాయకులు పూండ్ర జనార్దన్‌రెడ్డి, రాజు, శ్రీనివాస్, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి, నవంబర్ 25: మేడిపల్లి, భీమారం మండల కేంద్రాలతోపాటు గూండ్లపల్లి, పోరుమల్ల, కట్లకుంట, కొండాపూర్, భీమారం, దేశాయిపేట, గోవిందారం, మన్నెగూడెం, వెంకట్రావుపేట తదితర గ్రామాల్లో శనివారం వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దోనకంటి ఉమాదేవి, సర్పంచులు గడ్డం నారాయణ రెడ్డి, ఈర్నాల సంపత్ కుమార్, చెక్కపెల్లి అరుణ, నాంచారి స్వప్న, రాజేందర్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు చెన్నమనేని రవీందర్‌రావు, ఎంపీటీసీలు పన్నాల లావణ్య, రాజేశ్వర్‌రెడ్డి, అంకం వినోద, విజయసాగర్, మకిలి దాస్, పల్లి అర్జున్, నెల్లుట్ల పూర్ణిమ, ప్రభాకర్, సుధవేని లక్ష్మి, భూమేశ్‌గౌడ్, నాయకులు దోనకంటి వంశీరావు, అంగడి ఆనంద్‌కుమార్, రావు శ్రీనివాస్‌రావు, సల్లూరి నారాయణగౌడ్, తోకల రవీందర్, ఎండీ అజీమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి, నవంబర్ 25 : భీమారం మండల కేంద్రానికి చెందిన చేపల సంఘ సభ్యులు శనివారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతు తెలుపుతున్నట్లు తీర్మానం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చెక్కపెల్లి అరుణ, ఎంపీటీసీ పల్లి అర్జున్, నాయకుడు చెక్కపెల్లి రఘు, చేపల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో భీమారం ఉపసర్పంచ్ చేరిక

మేడిపల్లి, నవంబర్ 25: భీమారం మండల కేంద్ర ఉప సర్పంచ్ బసవరాజుల రాజు, యూత్ సభ్యులు శనివారం వేములవాడలో నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఇందులో యూత్ సభ్యులు పరమేశ్వర్‌రావు, మహేందర్‌రెడ్డి, గుండేటి వంశీ, గండి వంశీ, దాసరి నాగరాజు, దాసరి శేఖర్, అందె నరేశ్, చింత ప్రశాంత్, కమ్మరిపేట యువకుడు కోటగిరి రాజశేఖర్ తదితరులు ఉన్నారు.


**Format C-1**

**Declaration about criminal cases:**

*(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court of in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr)*

Name and address of Candidate : **KALVAKUNTLA SANJAY S/o K. VIDYA SAGAR RAO,** Aged 47 YEARS, R/o H. No. 2-1-426, MAIN ROAD, METPALLY PROPER AND MANDAL OF JAGTIAL DISTRICT OF TELANGANA STATE.

Name of the political party : **BHARAT RASHTRA SAMITHI PARTY (BRS)**

Name of the Election : Legislative Assembly Elections (MLA).

Name of the Constituency : **KORATLA (20)**

**I, KALVAKUNTLA SANJAY** a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| Sl. No. | Pending criminal Cases | | | Details about cases of conviction of Criminal Cases | |
|---|---|---|---|---|---|
| | Name of court | Case No. and Status of Case | Section (s) of Acts concerned and brief description of offence (s) | Name of the Court& date (s) of Order (s) | Description of offence (s) &Punishment imposed. |
| 01 | NIL | NIL | NIL | NIL | NIL |

Sd/- KALVAKUNTLA SANJAY, 20- KORATLA ASSEMBLY CONSTITUENCY CANDIDATE